సారంగాపూర్ మండల కేంద్రంలోని వివేకానంద ప్రాథమిక పాఠశాలలో గణిత దినోత్సవంలో భాగంగా శ్రీనివాస రామానుజన్ జయంతి నిర్వహించి తదుపరి గణితానికి చెందిన చార్ట్స్ ప్రదర్శించడం జరిగింది. అనంతరం పిల్లలచే ఉపన్యాస కార్యక్రమాలు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సముద్రాల గీత ప్రిన్సిపల్ విమల, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు






ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 23-12-2025 | పేజీలు: 16


# ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**పోలీసు ముఖ్య కార్యాలయం లో గ్రీవెన్స్ డే నిర్వహణ**
**జిల్లా నలుమూలల నుండి వి చ్చేసిన 32 ఫిర్యాదుదారులు**
**తక్షణమే ఫోన్ ద్వారా ఆదేశాలి చ్చి, పరిష్కారానికి హామీ**
**అసాంఘిక కార్యకలాపాలపై, ఎలాంటి సమాచారమైనా**
**8712659973 నెంబర్ కి వా ట్సప్ ద్వారా అందించవచ్చు**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 22, (ప్రజా జ్యోతి)**

ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి వారి ఫిర్యాదుల ను స్వీకరించి వారి సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకం విశ్వా సం పెంపొందించబడతాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. సోమవా రం పోలీసు ముఖ్య కార్యాల యం లో జిల్లా ఎస్పీ ప్రజా ఫి ర్యాదుల రోజు సందర్భంగా ఫి ర్యాదులను స్వయంగా స్వీక రించారు. జిల్లా నలుమూలల నుండి 32 ఫిర్యాదు దారులు తమ సమస్యలను నేరుగా జి ల్లా ఎస్పీకి తెలియజేశారు. ప్ర జా ఫిర్యాదులను ఓపిగ్గా విని వారి సమస్యల పట్ల సంబంధి త పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి పరిష్క రించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారమైన సమస్యల పైన గంజాయి, మ ట్కా, గుడుంబా మాదక ద్రవ్యా ల లాంటి ఎలాంటి సమాచార మైన 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా మెసేజ్ రూ పంలో అందజేయాలని ఈ వా ట్సాప్ నేరుగా జిల్లా ఎస్పీ కి ని ర్వహించబడుతుంది సమాచా రం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యా దుల విభాగం అధికారి కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.



## పెంబి మండలంలో నీతి యోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**ప్రత్యేక అధికారి శిల్పా రావు**



**ఖానాపూర్ (పెంబి) డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గంలోని పెంబి మండలంలో నితియోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని నితియోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ ప్రత్యేక అధికారి శిల్పా రావు అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమ అమలు తీరుపై ఆమె జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, బ్యాంకింగ్, పోస్టల్ సేవలు, పోషకాహారం, త్రాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. వివిధ శాఖల అధికారులు పెంబి మండలంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పెంబి మండల ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆమె సూచించారు. ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని పెంబి బ్లాక్‌లో అధికారులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని ప్రశంసించారు.

## లోటస్ అడ్వాన్స్ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**సారంగాపూర్, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి:** అడెల్లి గ్రామంలోని లోటస్ అడ్వాన్స్ పాఠశాల లో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత పితామహుడుగా పేరొందిన ఆచార్య రామానుజన్ సేవలను కొనియాడారు పాఠశాల కరస్పాండెంట్ గోస్కుల ప్రవీణ్ మాట్లాడుతూ రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను కొనియాడారు అతి సామాన్య కుటుంబంలో జన్మించిన రామానుజన్ విద్యార్థి దశలోని సంఖ్యాశాస్త్ర సిద్ధాంతాలను ఆవిష్కరించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులచే గణిత శాస్త్రానికి సంబంధించి నమూనాలను పాటల రూపంలో స్కిట్ల రూపంలో ప్రదర్శించి అలరించారు. రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో గణిత శాస్త్ర బోధకులు చాట్ల అర్చన తీగల రమా నాయుడు రాణి లను పాఠశాల తరఫున విద్యార్థుల తల్లిదండ్రులచే ఘనంగా సన్మానించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరాస్పాండెంట్ గోస్కుల ప్రవీణ్ ఉపాధ్యాయులు మాధవి వినిత కావ్య శ్రేయ సరస్వతి శిరీష మంజుల శ్రావణి పిఈటి రాథోడ్ రాము విద్యార్థులు పోషకులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 22,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచి లోక్ సభ సభ్యుడిగా గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి హనుమంత రెడ్డి లతో కలిసి గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మహనీయులు ఆచరించిన మార్గాన్ని అనుసరిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో మాత శిశు ఆరోగ్య కేంద్రంలో మాక్ గ్రిల్

అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు



**మంచిర్యాల, 22,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో మాత శిశు ఆరోగ్య కేంద్రంలో మాక్ గ్రిల్ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు ఎమర్జెన్సీలో పేషంట్లని ఎలా తీసుకురావాలి, అత్యవసర పరిస్థితుల్లో పేషెంట్ కి టైం వేస్ట్ కాకుండా చికిత్స తో పాటు పేషెంట్ ని ఎలా తీసుకురావాలి, అంబులెన్స్ నుంచి ఎలా రిసీవ్ చేసుకోవడం స్ట్రక్చర్పై ఎలా పండుకో పెట్టాలి, ఎలా వైద్యం అందించాలనే వాటిపై జిల్లా అధికారులు సిబ్బంది కి,అక్కడ ఉన్న పేషెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఫైర్ అయినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి, హాస్పిటల్లో ఉన్నవారే ఫైర్ ఎలా ఆర్పాలి, దగ్గర ఉన్న సిలిండర్ పిన్ ఎలా తీయాలి, ఎలా మంటలు ఆపాలనే వాటి పై కూడా అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెల్త్ డిపార్ట్మెంట్, హాస్పిటల్ సిబ్బంది , ఫైర్ సేఫ్టీ సిబ్బంది, జిల్లా అధికారులు పాల్గొన్నారు . డాక్టర్ శ్రీధర్ డిప్యూటీ సివిల్ సర్జన్ మాట్లాడుతూ, హాస్పిటల్ కి వచ్చిన పేషంట్లకి అలాగే సిబ్బందికి మాక్ గ్రిల్ కార్యక్రమం అవగాహన స్థాపిస్తావ్ సేఫ్టీ మేజర్ తో ఎలా చేయాలి అత్యవసర పరిస్థితుల్లో మనల్ని మనం కాపాడుకుంటూ పేషంట్లని ఎలా రక్షించాలి విపత్తు సమయాల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలని మాక్డ్రిల్ అవగాహన కార్యక్రమం నిర్వహించామని, జిల్లా సిబ్బంది హాస్పటల్ సిబ్బంది విపత్తు సమయంలో అందరూ సిద్ధంగా ఉండేలాగా మాక్డ్రిల్ మాక్ గ్రిల్ నిర్వహించి చూపించామన్నారు. సంచాలకులు వైద్య ఆరోగ్యశాఖ అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత ల ఆదేశానుసారము మంచిర్యాల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో అత్యవసర పరిస్థితులలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యక్రమం కింద ఆస్పత్రులు లో సత్వరంగా తీసుకోవలసిన చర్యల పైన అవగాహన మార్క్ డ్రిల్ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో డాక్టర్ వేదవ్యాస్, డాక్టర్ భీష్మ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ శ్రీమన్నారాయణ , డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా మాత శిశు సంరక్షణ కేంద్రంలోని వైద్యులు, వైద్య సిబ్బంది, డిపిఓ ప్రశాంతి, ప్రవళిక, రాజకుమార్ ,సుమన్, 108 అంబులెన్సు నర్సింగ్, అధికారులు బుక్కా వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి పాల్గొన్నారు.

# డబ్బా గ్రామంలో కొలువుతీరిన కొత్త పాలకవర్గం



**చింతలమానేపల్లి:డిసెంబర్ 22,(ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలో కొత్త పాలకవర్గం కొలువుదీరింది. డబ్బా గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులతో ప్రత్యేక అధికారి ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా డబ్బా గ్రామంలో నూతనంగా సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన డోంగ్రి సంతోష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఓట్లు వేసి నన్ను ఆశీర్వదించిన ప్రజలందరికీ రుణపడి ఉంటానని మీ ఆశయసాధనకు కృషి చేస్తానని, గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని గ్రామ పంచాయతీ ప్రజల క్షేమమమే నా లక్ష్యమని, పార్టీలకు అతీతంగా ఉపసర్పంచ్ తో పాటు 9మంది వార్డు సభ్యులను కలుపుకొని గ్రామంలో ఉన్న సమస్యలను తీర్చుడానికి నిరంతరం పాటు పడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో యువకులు, గ్రామస్తులు మహిళలు, అధికారులు, జీపీ సిబ్బంది, కార్యదర్శిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

**జన్నారం,డిసెంబర్22(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గణిత శాస్త్ర కోవిదుడు శ్రీనివాస రామనుజం పుట్టిన రోజును పురస్కరించుకుని జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. శ్రీనివాస రామనుజం చిత్రపటాలను పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు పలు రకాల ప్రదర్శనలు చేశారు. గణిత శాస్త్రానికి సంబంధించిన ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించి, ఆకట్టుకున్నారు. కలమడుగు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్వీజ్ పోటీలను, ముగ్గుల పోటీలను నిర్వహించారు. వివేకానంద పాఠశాలలో విద్యార్థులు రామనుజం నంబర్ 1729 అకారంలో కూర్చోని ప్రదర్శించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్ఎం లు పాల్గోన్నారు.

# సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం




**మంచిర్యాల, 22,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** డిసెంబర్ 23 న సింగరేణి ఆవిర్భవించి 137 సంవత్సరాలు గడిచిన సంధర్బంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంను సోమవారం నిర్వహించారు . లలితా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్,నాగోల్ ,హైదరాబాద్ లో వేడుకలు జరుగునని, ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల సాధక బాధలు,వారి అభిప్రాయాలు స్వీకరించి తదుపరి కార్యచరణ రూపొందిస్తామని, కావున సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు ఆళవందార్ వేణు మాధవ్, సామంతుల నర్సింగ్ రావ్, ఎం.విజయ బాబు గీస కనకయ్య,, భద్రయ్య, నర్సయ్య, రాజయ్యలు తెలిపారు.

# డోడ్డిగూడ గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు ప్రమాణస్వీకారం

**వాంకిడి, డిసెంబర్22(ప్రజాజ్యోతి ):** డోడ్డిగూడ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి అభినందనలు వాంకిడి మండలంలోని డోడ్డిగూడ గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, నేడు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ మాడవి నాగోరావు, ఉప సర్పంచ్ దుర్గం భీంరావు లకు, అలాగే అన్ని వార్డు సభ్యులు,వాడై ఉమేష్,సిదాం అయ్యు,మాడవి జైరాం,ఉప్రే సరోజ,మాడవి పగ్గుబాయి,ఆత్రం విమలబాయి,నాగోసే నిర్మల, హృదయపూర్వక అభినందనలు. సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు అందరూ ఐక్యతతో కలిసి డోడ్డిగూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నాము. ఇంతవరకు స్పెషల్ ఆఫీసర్గా గ్రామపంచాయతీ పరిపాలనలో ఎలాంటి ఆటంకం కలగకుండా సమర్థవంతంగా నిర్వహించిన లక్ష్మణ్ స్పెషల్ ఆఫీసర్కుమరియు గ్రామస్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# ఉప సర్పంచ్ ప్రమాణ స్వీకారం, సర్పంచ్ గైర్హాజరు – ప్రజల్లో అసంతృప్తి





**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గ్రామపంచాయతీ లో సోమవారం ఉప సర్పంచ్‌తో పాటు ఆరుగురు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అధికారికంగా నిర్వహించారు. గ్రామ పాలనకు సంబంధించిన కీలక కార్యక్రమమైన ఈ వేడుకకు గ్రామ సర్పంచ్ కావాలని హాజరుకాకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రజలు నేరుగా ఎన్నుకున్న ప్రజా ప్రతినిధిగా బాధ్యత వహించాల్సిన సర్పంచ్ ఈ కార్యక్రమానికి గైర్హాజరుకావడం ఆయన నిర్లక్ష్య వైఖరిని స్పష్టంగా ప్రతిబింబిస్తోందని గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌తో పాటు మరో ఏడుగురు వార్డు సభ్యులు కూడా హాజరుకాకపోవడం గ్రామ పాలనపై అనేక అనుమానాలకు తావిస్తోంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలతో ప్రత్యక్ష సంబంధం ఉన్న ప్రమాణ స్వీకారోత్సవం వంటి ముఖ్యమైన కార్యక్రమాన్ని తేలికగా తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజలతో కలిసి పాలన సాగించాల్సిన ప్రజా ప్రతినిధులు ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉండడం సరైంది కాదని వారు అభిప్రాయపడుతున్నారు. గ్రామంలో ఇప్పటికే త్రాగునీటి సమస్య, అంతర్గత రహదారుల దుస్థితి, పారిశుధ్య లోపాలు వంటి అనేక మౌలిక సమస్యలు నెలకొని ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్నికైన సర్పంచ్ ఈ తరహా అధికారిక కార్యక్రమాలకే హాజరుకాకపోతే, ఇక గ్రామాభివృద్ధిపై ఆయన ఎంత మేరకు దృష్టి సారిస్తారన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాభివృద్ధిపై నిర్లక్ష్య వైఖరే ఈ గైర్హాజరు వెనుక ప్రధాన కారణమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే సమయంలో, ఉప సర్పంచ్‌తో పాటు ప్రమాణ స్వీకారం చేసిన వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అయితే గ్రామ సర్పంచ్ లేకుండా గ్రామ పాలన ఎలా ముందుకు సాగుతుందన్న ప్రశ్నలు ప్రజల్లో చర్చకు వస్తున్నాయి. గ్రామాభివృద్ధిపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే సర్పంచ్ తన గైర్హాజరుపై వెంటనే ప్రజలకు స్పష్టత ఇవ్వాలని, ప్రజా ప్రతినిధిగా తన బాధ్యతలను గుర్తించి నిర్లక్ష్య వైఖరిని వీడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో గ్రామస్థాయిలో ఉద్యమానికి సిద్ధమవుతామని కొందరు హెచ్చరిస్తున్నారు.

# కమీషనరేట్ పరిధిలో జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం 4411 కేసులు పరిష్కరించబడ్డాయి

- 59 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులకు 53,24,105 తిరిగి అందజేత
- రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా




**మంచిర్యాల, 22,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** రామగుండము కమీషనరేట్ పరిధిలో జాతీయ మెగా లోక్ అదాలత్ లో మొత్తం 4411 కేసులు పరిష్కరించబడ్డాయని, 59 సైబర్ క్రైమ్ కేసులలో 53 లక్షల 24 వేల 105 లను తిరిగి బాధితులకు అందజేసినట్లు రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు .సోమవారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రామగుండం కమిషనరేట్ మంచిర్యాల, పెద్దపల్లి జోన్ ల పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న ( కాంఫౌండబుల్) ఐ పి సి కేసులు 386 , ఎస్ ఎల్ ఎల్ - 16 పరిష్కరించబడ్డాయని తెలిపారు . ఇ-పెట్టీ కేసులు .2971,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 1038 కలిపి మొత్తం 4411 కేసులు పరిష్కరించబడ్డాయని వివరించారు .సైబర్ నేరాల కు సంబందించి రామగుండం కమిషనరేట్ పరిధిలో 54 కేసులలో బాధితులకు రిఫండ్ అయినా మొత్తం 24 లక్షల 98 వేల 879 అని, .సిసిపిఎస్, పోలీస్ స్టేషన్ రామగుండంలో నమోదైన 5 కేసులలో బాధితులకు తిరిగి రిఫండ్ అయిన మొత్తం 28 లక్షల 25 వేల 226, మొత్తం 59 సైబర్ నేరాలకు సంబంధించి బాధితులకు తిరిగి రిఫండ్ అయిన మొత్తం డబ్బులు 53 లక్షల 24 వేల 105 రిఫండ్ చేయడం జరిగిందని పోలీస్ కమీషనర్ పోలీస్ కమీషనర్ తెలిపారు . ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ , రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుంచి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున టార్గెట్ కు మించి కేసులు పరిష్కరించబడినాయన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులను, సిబ్బందిని ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. త్వరలో కోర్టు సిబ్బందికి, ప్రతిరోజు మానిటర్ చేసిన అధికారులకు, త్వరలో రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు. కమిషనరేట్ లో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన రెండు జోన్ ల ప్రధాన న్యాయమూర్తులకు , జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు, పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన అధికారులు , సిబ్బంది తదితరులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు.




# రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీసుల అవగాహన

**ఖానాపూర్ నవంబర్ 16( ప్రజా జ్యోతి ):** రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు జాగ్రత్తలు పాటించాలంటూ ఖానాపూర్ పోలీసులు పట్టణంలో అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఎస్సై రాహుల్ గైక్వాడ్ మహిళా ఎస్సై దూట జ్యోతిమని లు ప్రజలకు పలు సూచనలు చేశారు సైకిల్ మోటార్లతో పాటు ఇతరత్రా కార్ హెవీ వెహికల్ నడిపేటప్పుడు రోడ్డుపైన రైట్, లెఫ్ట్ సూచనలతో అధిక వేగాన్ని నివారిస్తూ వాహనదారులతోపాటు ఎదుటి వ్యక్తులకు ఇబ్బందులు ప్రమాదాలు జరగకుండా ముసలుకోవాలని పోలీసులు ఆదేశించారు చట్టపరంగా డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా మైనార్టీ తీరని వ్యక్తులు వాహనం నడిపినట్లయితే చట్టరిత్య చర్యలు తీసుకోబడుతుందని ఎస్సైలు రాహుల్ గైక్వాడ్ జ్యోతిమణిలు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు వాహనదారులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



**కడెం, నవంబర్ 16 (ప్రజా జ్యోతి):** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలిచారు. క్లాస్ మేట్స్. కడెం మండలం లోని లింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 20 10-11 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు, బాధిత కుటుంబాల కు ఆర్థిక సాయం అందజేశా రు. బావాపూర్ గ్రామానికి చెందిన మిత్రురాలు మమత భర్త చనిపోవడంతో ఆ మిత్రురాలి కుటుంబానికి రూ. 15, 000 వేలు, అలాగే బ్రెయిన్ ట్యూ మర్ తో బాధపడుతున్న మం డలంలోని లింగాపూర్ గ్రామా నికి చెందిన చిన్నారి చిన్మయి కి ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఇందులో 2010-11 పదో తరగతి బ్యాచ్ మిత్రులు ఉన్నారు.

# గూడెంలో భక్తుల సందడి

-భారీగా తరలి వచ్చిన భక్తుల -వ్రతాలు ఆచరించిన 530మంది దంపతులు



**దండేపల్లి, నవంబర్ 16(ప్రజాజ్యోతి):** తెలంగాణ అన్నవరంగ ప్రసిద్ది చెందిన గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. ఆదివారం హాలిడే కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో మార్మోగింది.ముందుగా పక్కనే ఉన్న గోదావరి నదిలో స్నానం ఆచరించి గుట్టకు వచ్చి మొక్కును చెల్లించుకున్నారు. సుమారు 530 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతన్ని ఆచరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీప దానాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

## ఎస్టిపిపిలో నలుగురు ఉత్తమ ఉద్యోగుల ఎంపిక






జైపూర్, డిసెంబర్ 22: (ప్రజా జ్యోతి): సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎస్టిపిపిలో వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు ఏరియా డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి డి. కిరణ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ అభివృద్ధికి, విధి నిర్వహణలో నిబద్ధతతో పాటు ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను ప్రోత్సహించే భాగంగా ఈ ఎంపిక ప్రక్రియ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారు:బేతి నాగరాజు ఈఈ (ఈ ఎం), వాటర్ సిస్టం వాటర్ మేనేజ్‌మెంట్,ఎండి. మోబిన్ అకౌంట్స్ ఆఫీసర్, ఫైనాన్స్,మారెళ్ళ సురేష్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్, సివిల్,ఉప్పుగంటి రవితేజ క్లర్క్, ఏరియా స్టోర్,ఈ నలుగురు ఉద్యోగులను సింగరేణి దినోత్సవ వేడుకల సందర్భంగా ఎస్టిపిపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్ చిరంజీవి,ఎస్టిపిపి జీఎం ఎం.నరసింహారావు, జీఎం (పీసీఎస్) (ఓ ఎం)ఎం. మదన్మోహన్ ల చేతుల మీదుగా ఘనంగా సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు.

## చోర్పల్లి పంచాయతీ: సర్పంచ్, ఉప సర్పంచ్ ప్రమాణ స్వీకారం

ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 22ప్రజా జ్యోతి: ఆసిఫాబాద్ మండలంలోని చోర్పల్లి గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కమ్మరి పెంటయ్య, ఉప సర్పంచ్ చిట్ల నారాయణతో పాటు వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదయ్య, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, గ్రామ పెద్దలు పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి మిఠాయిలు తినిపించి, శాలువాలతో సన్మానించారు. గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ కమ్మరి పెంటయ్య, ఉప సర్పంచ్ చిట్ల నారాయణ తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటామని, పారదర్శక పాలన అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొని నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.



## గ్రామపంచాయతీల్లో నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారం

.గ్రామాభివృద్ధికి కొత్త దిశలో అడుగులు

మంచిర్యాల ప్రతినిధి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:జిల్లాలో సోమవారం నుండి నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాల ప్రమాణ స్వీకార వేడుకలు ఘనంగా జరిగాయి. ఇటీవల పూర్తి అయిన పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన సర్పంచులు, వార్డ్ సభ్యులు తమ బాధ్యతలు స్వీకరించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ సర్పంచులు అధికారికంగా బాధ్యతలు చేపట్టడంతో పల్లెల్లో కొత్త ఆశలు వెల్లివిరిశాయి.ప్రతి పంచాయతీ పరిధిలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గ్రామ పెద్దలు, వివిధ సంఘాల నాయకులు, యువత, మహిళలు పాల్గొని నూతన ప్రజా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలే తమకు బలం అంటూ పలువురు సర్పంచులు గ్రామంలోని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు.గ్రామాల్లో తాగునీరు, రహదారులు, కాలువలు, విద్యుత్ సౌకర్యాల మెరుగుదల, విద్యా రంగ అభివృద్ధి, మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతం ప్రధాన లక్ష్యాలుగా చేపట్టనున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అందించే ప్రయత్నాలు చేస్తామని కొందరు అధికారులు తెలిపారు. ఎన్నికలతో ఏర్పడిన విభేదాలను పక్కన పెట్టి అందరినీ కలుపుకొని గ్రామాభివృద్ధికి పనిచేయాలని పెద్దలు సూచించారు. ప్రజలను, ప్రజాప్రతి నిధులను కలుపుతూ సమైక్యతతో ముందుకు వెళ్లే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. నూతన పాలకవర్గం పగ్గాలు చేపట్టడంతో గ్రామపం చాయతీల్లో పరిపాలనా యంత్రాంగం కొత్త ఉత్సాహంతో కదిలే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు.




## శ్రీనివాస రామానుజన్ జీవితం ప్రతి చిన్నారిలో దాగి ఉన్న ప్రతిభకు స్ఫూర్తి

లి ఎథిక్ అకాడమీ డైరెక్టర్ చరణ్ రెడ్డి

లి మంచిర్యాల ఎథిక్ అకాడమీ స్కూల్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం నిర్వహణ



మంచిర్యాల, 22,డిసెంబర్, (ప్రజాజ్యోతి): శ్రీనివాస రామానుజన్ జీవితం ప్రతి చిన్నారిలో దాగి ఉన్న ప్రతిభకు స్ఫూర్తి అని మంచిర్యాల ఎథిక్ అకాడమీ డైరెక్టర్ చరణ్ రెడ్డి అన్నారు . శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాలలోని ఎథిక్ అకాడమీలో జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఎథిక్ అకాడమీ డైరెక్టర్ చరణ్ రెడ్డి మాట్లాడుతూ, గణితం భయపడే విషయం కాదని , ఆలోచనను పెంచే శక్తివంతమైన సాధనమని, ముఖ్యంగా ప్రీ%-%ప్రైమరీ దశలో గణితాన్ని ఆనందంగా పరిచయం చేస్తే పిల్లల్లో తార్కిక ఆలోచనతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. అలాగే ఎథిక్ అకాడమీలో గణిత విద్యను ఆటలు, అనుభవాలు, సహజ కార్యకలాపాల ద్వారా నేర్పిస్తున్నామని, దీని వల్ల పిల్లలు చిన్న వయసులోనే సంఖ్యలతో స్నేహం పెంచుకుంటారన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడటానికి ఉపాధ్యాయుల కృషి, సిబ్బంది సమన్వయం మరియు తల్లిదండ్రుల సహకారం ఎంతో తోడ్పడిందని, చిన్నారుల విద్య ప్రాముఖ్యతను సమాజానికి చేరవేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ పత్రికా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం, చిన్న వయసులోనే గణితంపై ఆసక్తిని పెంపొందించాలనే ఎథిక్ అకాడమీ లక్ష్యాన్ని స్పష్టంగా ప్రతిబింబించిందని నిర్వాహకులు తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్‌లో ఉన్న ఎథిక్ అకాడమీ స్కూల్ లో భారతదేశ ఖ్యాతిగాంచిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని, 2025 సంవత్సరంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ%-%ప్రైమరీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాక్టివిటీ బేస్డ్ గణిత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సంఖ్యలు, ఆకారాలు, లెక్కల ద్వారా చిన్నారుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాలను రూపొందించగా, ఇవి పిల్లలను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎథిక్ అకాడమీ డైరెక్టర్ చరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీమతి లక్ష్మి రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నిబంధనలు అతిక్రమించిన వాహనాలకు భారీ జరిమానా లైసెన్సులు రద్దు

మంచిర్యాల, 22,డిసెంబర్, (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా లో నిబంధనలు అతిక్రమించిన వాహనాలకు భారీ జరిమానా విధించామని డ్రైవర్లకు లైసెన్సులు కూడా రద్దు చేశామని ఇంచార్జ్ రవాణా శాఖ అధికారి సిహెచ్ రంజిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి, 2025 నుంచి నేటి వరకు పలు రకాల వాహనాలపై 1027 కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇందులో సుమారు 48 లారీలకు ఓవర్ లోడ్ కేసులు నమోదు చేయడం జరిగిందని, ఈ సంవత్సరం 77 వాహన డ్రైవర్ల లైసెన్సులు సస్పెండ్ చేయడం జరిగిందని, టాక్స్ రూపంలో పెనాల్టీ రూపంలో జరిమానా రూపంలో 27 కోట్ల 92 లక్షలను జిల్లా లో వసూలు చేయడం జరిగిందన్నారు. రవాణా శాఖ కొత్త చట్టాల ప్రకారం రెండవసారి ఓవర్ లోడుతో పట్టుబడితే ఆరు నెలలు వరకు వాహన పర్మిట్ రద్దు చేయబడుతుందని వాహనదారులు చట్టాలను అనుసరించాలని కోరారు.

# పర్యాటక అద్భుతాలను పరిచయం చేసిన వారికి బహుమతులు

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**కొమురం భీం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో దాగి ఉన్న పర్యాటక అందాలను ఫోటోలు, వీడియోల రూపంలో పరిచయం చేసిన వారికి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో భారీ నగదు బహుమతులు అందించడం జరుగుతుందని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పర్యాటక శాఖ అధికారి అష్ఫాక్ అహ్మద్ తో కలిసి '100 వీకెండ్ వండర్స్' గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు, విద్యార్థులు, కుటుంబాలు వారాంతాలలో వెళ్లేందుకు కొత్త ప్రదేశాలను అన్వేషిస్తుంటారని, ఈ నేపథ్యంలోనే 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో ఒక పోటీని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు తెలియని జలపాతాలు, పురాతన దేవాలయాలు, ట్రెక్కింగ్ పాయింట్లు వంటి 100 కొత్త గమ్యస్థానాలను గుర్తించి, వాటి వివరాలతో ఒక కాఫీ టేబుల్ బుక్ రూపొందించడమే ఈ పోటీ లక్ష్యమని తెలిపారు. నేచర్, వైల్డ్ లైఫ్, ఆర్ట్ అండ్ కల్చర్, హెరిటేజ్, వాటర్ బాడీస్, వంటకాలు, ఫామ్ స్టేస్, రిసార్ట్స్, స్పిరిచువల్, అడ్వెంచర్ వంటి 10 విభాగాల్లో ఎంట్రీలు



పంపవచ్చని తెలిపారు. ఎంచుకున్న ప్రదేశానికి సంబంధించి 3 మంచి ఫోటోలు, 60 సెకన్ల నిడివి గల వీడియో, ఆ ప్రదేశానికి రవాణా, బస, బడ్జెట్ వివరాలతో కూడిన 100 పదాల సమాచారాన్ని పోస్టర్ లో పేర్కొన్న గూగుల్ ఫామ్ / సోషల్ మీడియా ఎకౌంట్లకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు. ఉత్తమ ఎంట్రీలకు మొదటి బహుమతిగా 50 వేల రూపాయలు, ద్వితీయ బహుమతిగా 30 వేల రూపాయలు, తృతీయ బహుమతిగా 20వేల రూపాయలు అందించడం జరుగుతుందని, కన్సోలేషన్ బహుమతులుగా హరిత హోటల్స్ లో ఉచిత బస కల్పిస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు జనవరి 5వ తేదీ లోగా ఎంట్రీలు పంపించాలని కోరారు కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి వినతి పత్రం**

**మంచిర్యాల, 22,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** తమ పూర్తీ సమస్యలను పరిష్కరించాలని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కోరారు. సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండం రాజు రామచందర్ ఆధ్వర్యం లో రిటైర్డ్ ఉద్యోగులు మంత్రిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు అంతంత మాత్రమే తక్కువ పెన్షన్ వస్తుండడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఎక్కువ పెన్షన్ పెంచేలా ఒత్తిడి తేవాలని మంత్రిని కోరారు. సింగరేణి ఏరియా ఆసుపత్రుల్లో రిటైర్డ్ ఉద్యోగులకు అవుట్ పేషంటు, హైదరాబాద్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉచిత వైద్య సదుపాయాలను కల్పించాలని కోరామన్నారు. ప్రస్తుతం సి పిఆర్ఎంఎస్- మెడికల్ కార్డుకు అందిస్తున్న ఎనిమిది లక్షల వైద్య సౌకర్యాలకు అదనంగా మరో రెండు లక్షలను పెంచి 10 లక్షల వైద్య సౌకర్యాలను కల్పించాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా విన్న మంత్రి వివేక్ సానుకూలంగా స్పందించారు . సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల



సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ అవసరాలను కల్పించేందుకు కృషి చేస్తామని, రిటైర్య ఉద్యోగులకు సింగరేణి ఆసుపత్రులతోపాటు, హైదరాబాదులో అవుట్ పేషెంట్ వైద్య సదుపాయాల కల్పనపై వైద్య సౌకర్యాలకు మరో రెండు లక్షల కవరేజ్ పై సింగరేణి కొత్త సిఎండి కృష్ణ భాస్కర్ తో మాట్లాడతానని మంత్రి తెలిపారు.

## ఎలక్ట్రికల్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

**జైపూర్: డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలం లోని ఎస్టిపిపి లో డిస్పెన్సరీ పరిశ్రమల్లో జరిగే ఎలక్ట్రికల్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .మంచిర్యాల జిల్లా డిఎంహెచ్ఓ డా. ఎస్. అనిత నిర్వహించగా,అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై అనుకరణాత్మకంగా (మాక్ ఎక్సర్‌సైజ్) ప్రదర్శన ఇచ్చారు. పరిశ్రమల్లో ఎలక్ట్రికల్ షాక్‌కు గురైన వ్యక్తికి తక్షణ ప్రథమ చికిత్స ఎలా అందించాలి, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే అంశాలపై ప్రత్యక్ష డెమో ద్వారా అవగాహన కల్పించారు. మంచిర్యాల జిల్లా ప్రభుత్వ స్పెషలిస్ట్ డాక్టర్లు డా. శివ ప్రసాద్, డా. ఏ. కృష్ణ తేజ, డా. ముస్తఫా, ఎస్టిపిపి డిస్పెన్సరీ వైద్యులు డా. జానకి, మెడికల్ సిబ్బంది పాల్గొని వైద్య సహాయంపై అవగాహన కల్పించారు.అలాగే పవర్మేక్ సేఫ్టీ ఆఫీసర్ శ్రవణ్ పని



ప్రదేశాల్లో ఎలక్ట్రికల్ షాక్‌కు గురైన వ్యక్తికి తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, ప్రథమ చికిత్స విధానాలను మాక్ ఎక్సర్‌సైజ్ ద్వారా ప్రత్యక్షంగా ప్రదర్శించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్టిపిపి జీఎం ఎం. నరసింహారావు,జీఎం (పిసిఎస్)(ఓ ఎం) ఎం. మదన్మోహన్,సిఐఎస్ఎఫ్ కమాండెంట్ చాంచల్ సర్కార్,పవర్మేక్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్,డిజిఎం (సి ఐ) శివ ప్రసాద్,డిజిఎం (పర్సనల్)డి. కిరణ్ బాబు,ఇతర అధికారులు, సిబ్బంది, సిఐఎస్ఎఫ్ సిబ్బంది పవర్మేక్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మహా పాదయాత్ర

**మంచిర్యాల, 22,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 25 న గురువారం ఉదయం 8. 30 నిమిషాలకు మహా పాదయాత్ర ప్రారంభమవుతుందని మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి కర్ర కంటి రవీందర్ ఆదివారం తెలిపారు. మహా పాదయాత్ర నిర్వహణ మంచిర్యాలలో గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రముఖ దేవాలయాల దర్శనం కోసం సామూహికంగా భజనలతో, కోలాటాలతో పాదయాత్రలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు .కావున ఈ సంవత్సరం కూడా జిల్లా కేంద్రంలో హమాలివాడలో గల శ్రీ భక్త ఆంజనేయ శిరిడి సాయి దేవాలయం నుంచి సుమారుగా 12 కిలోమీటర్ల దూరంలో గల మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామంలో గల బుష్య ముఖ పర్వతం వరకు పాదయాత్రగా వెళ్లడం జరుగుతుందని, ఇందులో దాదాపు 120 మంది పాల్గొంటారని వివరించారు . ఈ మేరకు మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మహా పాదయాత్ర నిర్వహణ కోసం మంచిర్యాల పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యం లో మహా పాదయాత్రకు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు .

## చింతల మానేపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మెల్సీ దండే విట్టల్ జన్మదిన వేడుకలు.....

**చింతలమానేపల్లి:డిసెంబర్ 22,(ప్రజాజ్యోతి):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లిమండలం ప్రజలు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానుల జన హృదయనేత,సిర్పూర్ నియోజకవర్గం అభివృద్ధి ప్రధాతలి మన అభిమాన నాయకులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ కు పుట్టినరోజు సందర్భంగా చింతలమానేపల్లి మండల తాజా మాజీ ఎంపిపి డుబ్బుల నానయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలుపుతు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతలమానేపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.







# అట్టహాసంగా నూతన సర్పంచ్ ల ప్రమాణ స్వీకారం

**గ్రామాభివృద్దే లక్ష్యంగా పని చేయాలి. ఎమ్మెల్యే బొజ్జు పటేల్**



**జన్నారం,డిసెంబర్22(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయతీలకు చెందిన నూతన సర్పంచుల,పాలక వర్గాల ప్రమాణ స్వీకారం అట్టహాసంగా కొనసాగింది. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ లు ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామాభివృద్దే లక్ష్యంగా పని చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్ మేజర్ పంచాయితీ సర్పంచ్ గా జక్కు సుష్మ భూమేష్ సోమవారం పొనకల్ పంచాయితీ ఆఫీస్ లో పాలక వర్గంతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. పొనకల్ గ్రామాభివృద్దికి తన శక్తి వంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని కొంత మంది గిట్టని వ్యక్తులు సోషల్ మీడియాలో అసత్యపు ప్రచారం చేస్తున్నారని ఇన్ని రోజులు సహనం పాటించానని ఇక నుండి ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. అనంతరం మహిళలు,యువత తో కలిసి డాన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ జక్కు సుష్మ,మాజీ సర్పంచ్ జక్కు భూమేష్,మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్,ఉప సర్పంచ్ అప్పాల జలపతి, కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ముజాఫర్ అలీఖాన్,సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్,సుభాష్ రెడ్డి,మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు రైల్వే ఛార్జిలలో రాయితీ కల్పించడానికి జాతీయ స్థాయిలో పోరాటలు సాగుతున్నాయి



**మంచిర్యాల, 22,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** వయోవృద్ధులకు రైల్వే ఛార్జిలలో రాయితీ కల్పించడానికి జాతీయ స్థాయిలో పోరాటలు సాగుతున్నాయని వయోవృద్ధుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పలుగుల రాంచంద్రయ్య తెలిపారు . వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య మంచిర్యాల జిల్లా ఆధ్వర్యం లో సోమవారం మంచిర్యాల డే కేర్ సెంటర్ లో వయోవృద్ధుల సమాఖ్య ప్యాకెట్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పలుగుల రాంచంద్రయ్య హాజరు అయ్యారు . మంచిర్యాల డే కేర్ సెంటర్ లో జరిగిన జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య నూతనకమిటీ అభినందన కార్యక్రమానికి హాజరైన ఆయన నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు సయింద్ల మొండయ్య, ప్రధాన కార్యదర్శి కేశిరెడ్డి మధుసూదనరెడ్డి, కోశాధికారి సీ హెచ్ రామయ్య లను శాలువాలతో సన్మానించారు. అలాగే ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు దేవిదాస్ దేష్పాండే కూడా వారిని సన్మానించారు. అనంతరం పలుగుల రాంచంద్రయ్య 2026 సంవత్సర ప్యాకెట్ డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, వృద్దుల హక్కులపై చట్ట అవగాహన, పాఠశాలలో సంస్కార వికాస శిక్షణకార్యక్రమాలు ఏర్పాటు చేయంచుట, విద్యార్ధులలో పొడసుపుతున్న అసంఘిక చట్టావ్యతిరేక పోకడలను నివారించుటకు సంస్థ కృషి చేస్తున్నట్లు తెలిపారు . వయోవృద్ధులకు రైల్వే ఛార్జిలలో రాయితీ కల్పించడానికి జాతీయ స్థాయిలో పోరాటలు సాగుతున్నాయని, ఆర్టిసి లో వృద్దులకు రాయితీని కల్పించడానికి కూడా రాష్ట్ర కమిటీ ప్రయత్నిచుచున్నదన్నారు. ఈ కార్యక్రమములో సభ్యులు దయానంద్, సత్యనారాయణ, అశోక్, పళ్ళ సత్యనారాయణ, గంగాధర్, రామయ్య, రాజిరెడ్డి, రవీందర్ రావు, శంకర్ గౌడ్, పెద్దయ్య,అల్లాడి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## 15 గ్రామ పంచాయతీల్లో కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గాలు. . . .



**తాండూర్ డిసెంబర్ 22 ప్రజాజ్యోతి:** తాండూర్ మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో సోమవారం నూతన పాలకవర్గాలు కొలువు తీరాయి. ఆయా గ్రామాల్లో పంచాయతీ సర్పంచులు , ఉప సర్పంచులు, వార్డు సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో గ్రామ పంచాయతీలు సందడిగా మారాయి. మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయినటువంటి తాండూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ గా ముడిమడుగుల సురేష్ ప్రమాణస్వీకారం చేశారు ఉప సర్పంచ్ గా సత్యనారాయణ ప్రమాణస్వీకారం చేశారు వారితోపాటు 14 మంది వార్డ్ సభ్యులు సైతం ప్రమాణస్వీకారం చేశారు ,ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సభకు తాండూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అధ్యక్షత వహిస్తూ నూతనంగా ఎన్నుకోబడ్డ పాలకవర్గాన్ని శు భాకాంక్షలు తెలుపుతూ గ్రామ అభివృద్ధికై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రజలు తమపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని వారు సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరంగి శంకర్ మాట్లాడుతూ గ్రామ సమస్యలపై ఎప్పటికప్పుడు సర్పంచ్ తో పాటు పాలకవర్గం స్పందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్రామ అభివృద్ధిలో అందరూ తోడు పడాలని కోరారు, మండలానికి చెందిన ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు మాట్లాడుతూ గ్రామస్తులు తమపై నమ్మకంతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.



## నూతన సర్పంచ్ పవన్, ఉప సర్పంచ్ గుర్నూలే విట్టల్ ప్రమాణ స్వీకారం

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:** వాంకిడి మండలంలోని జంబూల్ ధరి గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పవన్, ఉప సర్పంచ్ గుర్నూలే విట్టల్ మరియు వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గం సందీప్, పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల అధ్యక్షుడు గుర్నూలే నారాయణ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వారు నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు మిఠాయిలు తినిపించి, శాలువాతో సన్మానించడం జరిగింది. సర్పంచ్ పవన్ మరియు ఉప సర్పంచ్ గుర్నూలే విట్టల్ గ్రామ అభివృద్ధి, ప్రజాసేవ, మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తామని, గ్రామస్థుల సమస్యలను పరిష్కరించడానికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు కొత్త పాలకవర్గానికి అభినందనలు తెలిపారు.

కాక సేవలు మరువలేనివిలి

## జేత్వాన్ బుద్ధ విహార్ లో కాకా11 వర్ధంతి



**వాంకిడి, డిసెంబర్22( ప్రజా జ్యోతి):** నిమ్న వర్గాలకు దళిత నేత గడ్డం వెంకటస్వామి చేసిన సేవలు మరువ లేనివన , భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ లు అన్నారు. సోమవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన గడ్డం వెంకటస్వామి 11వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు హైదరాబాద్ సికింద్రాబాద్ పట్టణాలలో నిరుపేదలకు దాదాపు 85 వేల గుడిసెలు నిర్మించి ఇచ్చినందుకు గడ్డం వెంకటస్వామిని గుడిసెల వెంకట స్వామిగా (కాక) రాష్ట్ర ప్రజలు పిలుస్తారని వారు పేర్కొన్నారు. భారతదేశ రాజకీయాల్లో అనేక కార్మిక సంస్కరణలను తీసుకువచ్చి కార్మిక పక్షపాతిగా పేరు సంపాదించిన మొట్టమొదటి దళిత నేత గడ్డం వెంకటస్వామి అని అప్పటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ నుండి నేటి సోనియాగాంధీ వరకు రాజకీయాల్లో కొనసాగిన వెంకటస్వామి అనేక అభివృద్ధి పనులలో పాల్పంచుకున్నారని వారన్నారు.

**బుద్ధ విహార్ లో కాకా వర్ధంతి**

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో భారత దేశ కార్మిక శాఖ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాక) 11వ వర్ధంతిని నిర్వహించి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కార్యదర్శి రామ్ టెంకీ ప్రతాప్, శ్రామినర్ విద్యాసాగర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మహల్కార్ అరుణ్, డోంగడి రమేష్, బల్వంత్ ఉప్రే, దుర్గం మనోజ్, సుధాకర్ లడ్డు, సుధాకర్, దుర్గం స్వాగత్ ,తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదం ఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాద కారణాలపై డీసీపీ విచారణ

**జైపూర్, 22,డిసెంబర్ ( ప్రజా జ్యోతి ):** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని ఇందారం క్రాస్ రోడ్ సమీపంలో సోమవారం ఉదయం మహారాష్ట్ర చంద్రాపూర్ నుంచి వరి నాట్లు వేసేందుకు 22 మంది కూలీలతో సుల్తానాబాద్ వెళ్తున్న ట్రాలీ వాహనం రోడ్డు ప్రక్క పార్క్ చేసి ఉండగా దానిని లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు చనిపోయారు. 14 మంది గాయపడగా వారిని మెరుగైన చికిత్స కోసం చంద్రపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ స్వయంగా సందర్శించి ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రమాదం కి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డీసీపీ, ప్రమాదం జరగడానికి ఖచ్చితమైన కారణాలను తెలుసుకోవాలనీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తక్షణమే భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని సూచించారు. డీసీపీ వెంట జైపూర్ ఏసీపీ ఆర్ వెంకటేశ్వర్లు, జైపూర్ సీఐ నవీన్, జైపూర్ ఎస్ ఐ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## అంకుసాపూర్ గ్రామంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి్రా** ఆసిఫాబాద్ మండలం అంకుసాపూర్ గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ టేకం గంగారం, ఉపసర్పంచ్ దుర్గం మరియు వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుకలో వారు తమ బాధ్యతలను స్వీకరించారు. వార్డు సభ్యులుగా కుడిమేత, విమల, నైతం, సొంబాయి, వెద్మ సోము, కనక, మోతిరం, బూట్లే, లలిత, పాస్తం, సంపత్, బండి, మల్లేష్, బనోత్, నరేష్, లోబడి, శ్రీనివాస్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమాన్ని ప్రతేక్ అధికారి సమక్షంలో, పంచాయతీ సెక్రెటరీ మేడమ్ కవిత ఘనంగా నిర్వహించి, కొత్త పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు తమ బాధ్యతలను గుర్తు చేసుకుని, గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల ప్రగతి మరియు ప్రజాసేవకు కట్టుబడి ఉంటారని హామీ ఇచ్చారు. గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని కొత్త పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి ప్రతీకగా నిలిచింది. తద్వారా గ్రామ ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునఃప్రారంభం ఏర్పడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# ఇందారం క్రాస్ రోడ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ఖముగ్గురు మృతి, 14 మందికి గాయాలు**



జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారం క్రాస్ రోడ్ సమీపంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మహారాష్ట్ర చంద్రాపూర్ నుంచి వరి నాట్లు వేసేందుకు 22 మంది కూలీలతో సుల్తానాబాద్ వెళు_న్న ట్రాలీ వాహనం రోడ్డు ప్రక్కన పార్క్ చేసి ఉండగా, వెనుక నుంచి వచ్చిన లారీ డి కొట్టడంతో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో 14 మంది తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వారిని తక్షణమే మెరుగైన చికిత్స కోసం చంద్రాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ సంఘటన స్థలాన్ని స్వయంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, ప్రమాదానికి దారితీసిన ఖచ్చితమైన కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తక్షణమే భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని సూచించారు.డీసీపీ వెంట జైపూర్ ఏసీపీ ఆర్. వెంకటేశ్వర్లు, జైపూర్ సీఐ నవీన్, ఎస్ఐ శ్రీధర్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మెల్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు..



**మందమర్రి, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):**మందమర్రి కార్మెల్ అకాడమీ పాఠశాలలో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ హాజరయ్యారు. ఫాదర్ పయసు, ఫాదర్ సాఫిన్, ఫాదర్ జిజో, కార్మెల్ పాఠశాల డైరెక్టర్ జే.వీ.ఆర్ రెక్స్ లతో కలిసి మొదట గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా అయిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ గణితం అంటేనే జీవితం అని జీవితంలో ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని పరిష్కారం లేని సమస్య లేదని ఆత్మస్థైర్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల వారికి విద్య అందించే ప్రయత్నంగా అధునాతన సౌకర్యాలతో కార్మెల్ అకాడమీ డిగ్రీ కళాశాల నిర్మించి అమ్మాయిలకు హాస్టల్ సదుపాయం అందుబాటులోకి తేవటం అభినందించాల్సిన విషయం అన్నారు. తన కుమారుడు ఇదే పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను రాధాకృష్ణ గుర్తు చేసుకున్నారు. అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కిరణ్, అమర్, కృష్ణ పాల్గొన్నారు.

# మందమర్రి మార్కెట్ వ్యాపార సంఘం ఎన్నికల్లో అక్రమాలు



**మందమర్రి టౌన్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** తేది 20-12-2025 శనివారం రోజున మందమర్రి మార్కెట్ వ్యాపార సంఘం (రిజిస్ట్రేషన్ నెం. 236/2022) అధ్యక్ష ఎన్నికల్లో తీవ్ర అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని ఎన్నికల్లో పోటీ చేసిన పోటీదారుడు మాయ రమేష్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాయ రమేష్ మాట్లాడుతూ ముందుగా నిర్ణయించిన ఒప్పందాల ప్రకారం ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయబద్ధంగా జరగాల్సి ఉండగా, కొన్ని వర్గాల వ్యక్తులు అక్రమ పద్ధతులకు పాల్పడి ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేశారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా ఓటర్ జాబితాలో అక్రమ మార్పులు చేయడం, నిర్ణీత గడువు తర్వాత కొత్త ఓట్లు చేర్చడం, కొందరికి నిబంధనలకు విరుద్ధంగా ఓటు హక్కు కల్పించడం జరిగిందని తెలిపారు. కోందరి ఓటర్ల వివరాల్లో కుట్రపురితంగా నిబంధనలకు విరుద్ధంగా ఓటర్ వివరాలను పూర్తిగా వెల్లడిచలేదు ఫోన్ నెంబర్లు నమోదు చేయలేదు. గతంలో షాపులు నడిపి ఇప్పుడు పూర్తిగా మూసివేసిన షాపుల పేరుతో సభ్యత్వాలు ఇచ్చారు. అదేవిధంగా కోన్ని షాప్ లో షాప్ ఓనర్ తో పాటు వర్కర్స్ కు సైతం ఓటు హక్కు కల్పించారు. ఒకే వ్యక్తికి రెండు ఓట్లు కల్పించారు. ఎన్నికలకు ముందు రోజు వరకు అక్రమ సభ్యత్వాలు చేపట్టి ఓటు హక్కులు కల్పించారు. ఓటరు జాబితాలను ఎక్కడ ప్రదర్శించలేదు. ఇలా చూస్తే పూర్తిగా ఓటరు జాబిత అవకతవకలతో నిండిపోయింది. ఓటర్ జాబితాను విడుదల చేస్తే అవకతవకలు బయటకు వస్తాయనే ఉద్దేశ్యంతో బయట రాకుండ చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం బూత్ పరిసరాల్లో ప్రచారం చేయరాదన్న నిబంధనలను కూడా ఉల్లంఘించారని ఆయన పేర్కొన్నారు. ఈ పరిణామాలపై మందమర్రి పోలీస్ శాఖకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు తాను న్యాయపోరాటం కొనసాగిస్తానని అతి త్వరలో కోర్టును ఆశ్రయిస్తా అని రమేశ్ స్పష్టం చేశారు.

# ఉమ్మడి జిల్లాలోని పది పాఠ శాలలా విద్యార్థులకు కాగజ్న గర్ మైనార్టీ బాలుర గురుకుల బ్లాక్ వన్ లో ఆటల పోటీలు

**డిసెంబర్ 22, సిర్పూర్ (టి) నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ బల్లాలలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠ శాల బ్లాక్ 01 లో ప్రిన్సిపాల్ రోమీ ప్రతిభ అధ్యక్షతన జరిగిన గత మూడు రోజుల క్రీడా మహెూత్సవ ములో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మైనార్టీ గురుకుల 10 పాఠశాలల విద్యార్థులకు జరిగిన క్రీడల్లో ఆయా పాఠశాలల ఉపా ధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొనగా,ముగింపు క్రీడ మహెూ త్సవ సందర్భంలో గెలుపొందిన జట్లకుబహుమతులు, మెమొంట్లో అందజేయడానికి డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ మొహమ్మద్ నదీమ్ ఖూద్దూసి,ఆర్ఎల్సి డాక్టర్ రాజేంద్ర,విజిలెన్స్ అధికారి తాహి రుద్దీన్, ఈ ముగింపు కార్యక్రమా నికి హాజరైనారు.అట్టి తరుణంలో ఈకార్యక్రమానికిఆహ్వానం అందు కున్న కాగజ్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్,జైనుర్, మంచిర్యాల్,చెన్నూర్,నిర్మల్, ఆదిలాబాద్,వివిధ పది మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి, మెమొంటోళ్లు అందజేశారు. అనంతరం డిఎండబ్ల్యూఓ మొహమ్మద్ నదీమ్ ఖూద్దూసి, విజిలెన్స్ అధికారి తాహిరుద్దీన్, ప్రిన్సిపాల్ రోమి ప్రతిభ మాట్లాడు తూ..గత మూడు రోజుల నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 10 మైనార్టీ గురుకుల పాఠశాలల విద్యార్థులకు వివిధ రకాల క్రీడా ఆటల పోటీలను కాగజ్నగర్ మైనార్టీ గురుకుల పాఠశాల బ్లాక్ 01 లో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ మూడు రోజులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటల పోటీల నిర్వహించి వచ్చిన విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ సిబ్బందికి భోజనా లతో పాటు అన్ని రకాల సౌకర్యా లు కల్పించడం జరిగిందని అన్నారు.అదేవిధంగా ఆటల



పోటీలు విజేతలుగా నిలిచిన ఆయా పాఠశాలల విద్యార్థులకు బీఎండబ్ల్యూ,ఆర్ఎల్సి,విజిలెన్స్ అధికారి సర్కిల్ ఇన్స్పెక్టర్, విద్యా ర్థులతో సహా వచ్చిన ఉపాధ్యాయ సిబ్బందితోవిద్యార్థులకు బహుమ తులు ప్రధానం చేసి అందజేశామ ని అన్నారు.ఇదే ఉత్సవంతో మైనార్టీ గురుకులాల విద్యార్థులు అన్నింట్లో రానించాలని, క్రీడలతో పాటు ఉన్నత విద్య అభ్యసించా లని, మంచి నడవడిక కలిగి, ఉండాలని అన్నారు.నిత్య జీవితం లో విద్యతో పాటు టెక్నీషియన్ నైపుణ్యం నేర్చుకోవాలని, క్రమ శిక్షణతో ఉండాలని పెద్దలను గౌరవించాలని మంచి అలవాట్లు నేర్చుకొని మంచిగా చదివి ఉన్నత విద్య అభ్యసించి మంచి పదవు లు చేపట్టాలని కాంక్షించారు. కన్నా తల్లిదండ్రుల,చదువుకున్న పాఠశాలకు,విదందించిన గురువు లకు గౌరవంతో పేరు తీసుకురా వాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయం చేసిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృత జ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని పది మైనార్టీ గురుకుల పాఠశా లల విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

**-వినయం విధేయతతో విజ్ఞానం విజయాలు**

**-క్రమశిక్షణ పెంపొందించుకుంటే ఉత్తమ పౌరులుగా**

**-ఉపాధ్యాయులే ఉన్నతికి కారకులు బోథ్ సీఐ గురుస్వామి**

**బోథ్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బోథ్ సీఐ గురుస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బోథ్ నేచర్ కంజర్వేషన్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, మోటివేషనల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. చదువుకునే సమయంలో విద్యార్థులు ఎలాంటి చెడు ప్రభావాల జోలికి వెళ్లవద్దని, పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని తెలిపారు. తాము చదువుకునే సమయంలో ఇన్ని వసతులు లేవని అరకొర వసతుల మధ్య చదివి ఉద్యోగాలు సాధించామని అన్నారు. అనంతరం ఎస్ఐ శ్రీ సాయి మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని వారి ఆకాంక్షలను గుర్తించి కష్టపడి చదవాలని తెలిపారు. పిల్లల ఉన్నతి కోసం తల్లిదండ్రులు పడే కష్టాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం మోటివేషనల్ స్పీకర్స్ అల్లం సాయి కృష్ణ, రమణ గౌడ్ గొడిసెల లు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, పరీక్షల సన్నద్ధతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజేపల్లి నర్సయ్య, ఉపాధ్యాయులు గంగయ్య, బిక్క గంగయ్య, బోథ్ నేచర్ కంజర్వేషన్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.





# ప్రమాణ స్వీకారం: బాంబర గ్రామంలో ప్రజాసేవలో కొత్త దశ ప్రారంభం

**ఆసిఫాబాద్, డిసెంబర్ 22 - ప్రజా జ్యోతి:** వాంకిడి మండలం బాంబర గ్రామ పంచాయతీలో ప్రజాసేవలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బెండరే కృష్ణజీ, ఉపసర్పంచ్ జాడి సంతోష్ మరియు అన్ని వార్డు సభ్యులు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వాంకిడి తహసీల్దార్ ప్రత్యేకంగా హాజరై, నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ, “నూతన పాలకవర్గం గ్రామ అభివృద్ధి మరియు ప్రజాసేవలో కట్టుబడి పని చేస్తారని ఆశిస్తున్నాం. ప్రతి పౌర సమస్య పరిష్కారానికి వారు మరింత దృఢమైన సంకల్పంతో ముందుకు రావాలి” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు కూడా పాల్గొని నూతన పాలకవర్గాన్ని అభినందించారు. స్థానికులు ఈ ప్రమాణ స్వీకారం బాంబర గ్రామంలో పాలనలో కొత్త అధ్యాయానికి ప్రతీకగా నిలుస్తుందని, గ్రామ అభివృద్ధికి నూతన ప్రేరణనివ్వాలని అభిప్రాయపడ్డారు. గ్రామంలోని ప్రజలు, సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ద్వారా సమగ్ర అభివృద్ధి, పారదర్శక పాలన మరియు ప్రజాసేవలో నూతన మార్గదర్శకత్వం తీసుకురాగలదని ఆశిస్తున్నారు.

# కర్జెల్లి జీపీ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహప్రతిష్టాపన భూమి పూజ...

**కర్జెల్లి నూతన సర్పంచ్ చౌదరి నారాయణ....**

**చింతలమానేపల్లి :డిసెంబర్ 22,(ప్రజాజ్యోతి ):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలం పరిధిలోని కర్జెల్లి గ్రామపంచాయతిలో రెండవ సాధారణ గ్రామపంచాయతీసర్పంచ్ ఎన్నికలు నిర్వహించగా గ్రామస్తులకు ఎన్నికలలో ఇచ్చిన హామీ వాగ్దానము ప్రకారం గెలిచిన వెంటనే సర్పంచ్ బాధ్యతలు ప్రమాణ స్వికరణపిదప ఎస్సీ వాడాలో అంబేద్కర్ విగ్రహాప్రతిష్టపన చేస్తానని చెప్పిన మాటనెరవేర్చిన సర్పంచ్ చౌదరి నారాయణ ప్రమాణ స్వికరణరోజేమహనీయుని విగ్రహన్ని భూమిపూజా చేశారు. ఎస్సీ వాడ ప్రజలు సర్పంచును అభినందించారు. కృతజ్ఞతలు తెలుపుతూ హార్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్చౌదరి నారాయణ, ఉప సర్పంచ్ నీకాడే గణేష్, డోకే, లక్ష్మి నారాయణ, చౌదరి లక్మాజీ, నాయన తిరుపతి, నాయుడి శ్రీను, అంబేద్కర్ సంఘం నాయకులు,ఎస్సి వాడ వాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతలు చేపట్టిన తొలి రోజే హామీ నెరవేర్చిన సర్పంచ్

**మోతుగూడ గ్రామంలో సమస్యల పరిష్కారానికి శ్రీకారం**

**ఆసిఫాబాద్,టౌన్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలం మోతుగూడ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా బొట్టుపల్లి గోపాల్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన తొలి రోజే గ్రామ పంచాయతీ సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొని తన హామీని కార్యరూపంలో చూపించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద ఉన్న త్రాగునీటి బావిలో నీళ్ల మోటారు ఏర్పాటు చేయించి, గ్రామస్థులకు త్రాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సర్పంచ్ గోపాల్‌ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, మోతుగూడ గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని



హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పారదర్శక పాలన అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాందాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సిర్పూర్(టి) మండలంలో 16 గ్రామ పంచాయతీల సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

**స్పెషల్ ఆఫీసర్ ఎంఈఓ సాంబశివుడు అధ్యక్షతన జరిగిన సిర్పూర్(టి)మేజర్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం**

**డిసెంబర్ 22 సిర్పూర్(టి)నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల మేజర్ గ్రామపంచాయతీ నూతన పాలక వర్గం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారం మహోత్స కార్యక్రమానికి మండల విద్యాధికారి సాంబశివుడు ప్రత్యేక అధికారి గా వారి అధ్యక్షతన సర్పంచ్ ఒడ్డేటి నాగమణి, ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్,14 వార్డ్ ల వార్డ్ మెంబర్లు,మొహమ్మద్ ముక్రం హుస్సేన్,పర్వీన్ భాను, జీనత్ కలాం పఠాన్,అస్లంబిన్ అబ్దుల్లా, సాయి బనర్కర్, షేక్ అఫ్రా, మౌల్కర్ పద్మ,మచ్చ సుజాత, తోర్ గణేష్, ఎల్ములే కల్పన,బోర్కుట్ లలిత,తోర్ తిరుపతి,దీప సర్కార్, దుర్గం ప్రశాంత్ లు స్పెషల్ ఆఫీసర్ సాంబశివుడు సమక్షంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.అంతకుముందు శివాజీ చౌక్ లో శివాజీ విగ్రహానికి పూల దండలు వేసి నివాళులు అర్పించారు.అదేవిధంగా జై భీమ్ నగర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించి టపాసులు పేల్చి భారీ ర్యాలీగా సర్పంచ్ ఓడేటి నాగమణి, ఉప సర్పంచ్ దుర్గం ప్రశాంత్, వివిధ వార్డ్ మెంబర్లు మేజర్ గ్రామ పంచాయ తీకి చేరుకున్నారు. సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్ల ప్రమాణ స్వీకారానికి బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్,పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం బిజెపి నాయకులతో కలిసి హాజరైన,ప్రమాణస్వీకారం అనంతరం




గ్రామ పంచాయతీ సెక్రెటరీ తిరుపతి ఆధ్వర్యంలో, ప్రజలచే నూతనంగా ఎన్నుకో బడిన పాలకవర్గం,సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ లను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం వారిని శుభాకాంక్షలు తెలిపారు.ఇదే మాదిరిగా16గ్రామ పంచాయతీల పరిధిలోని సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం ప్రభుత్వ అధికారుల సమక్షంలో జరిగింది.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నూతన పాలకవర్గం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తమ బాధ్యతలను గుర్తు చేసుకుని, గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల ప్రగతి మరియు ప్రజాసేవకు కట్టుబడి ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల గ్రామస్తులు పాల్గొని కొత్త పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి ప్రతీకగా నిలిచింది. తద్వారా గ్రామ ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునఃప్రారం భం ఏర్పడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# కొలువుదీరిన గ్రామ పాలకవర్గం

**చెన్నూరు డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):** మండలంలోని సోమనపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా సోమవారం రోజున తోకల మల్లేష్ భాధ్యతలు స్వీకరించారు. ప్రత్యేకాధికారి శివ రంజని ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసి ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ ఉప సర్పంచ్ గా భాధ్యతలు స్వీకరించిన తుమ్మల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజల సేవే లక్ష్యంగా పని చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం: డా,రూపునార్ రమేష్

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 22ప్రజా జ్యోతి:** గ్రామాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని బీసీ జేఏసీ చైర్మన్ రూపునార్ రమేష్ అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా పారదర్శకంగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలని ఆయన సూచించారు. సోమవారం ఆసిఫాబాద్ మండలం ఎల్లారం గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్‌లు మరియు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన ప్రజాప్రతినిధులను అభినందించి శాలువాలు కప్పి సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలతో ఎల్లప్పుడూ నిబద్ధతతో ఉంటుందని, గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని ఆయన తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు.

# అవమానించారంటూ వార్డు సభ్యుల ఆవేదన.

**చెన్నూర్ డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):** గ్రామ కార్యదర్శి వివక్ష కారణంగా తాము ప్రమాణ స్వీకారానికి నోచుకోలేకపోయామని వార్డు సభ్యులు ఆవేదన వ్యక్తం చేసిన ఉదంతం కోటపల్లి మండలం రాపన్ పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. సోమవారం రోజున రాపనపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి సర్పంచ్, ఉపసర్పంచ్, కొందరు వార్డు సభ్యులను మాత్రమే పిలిచి రెండవ వార్డు మెంబర్ గడిపెల్లి అశోక్, ఐదవ వార్డు సభ్యురాలు సుంకరి లక్ష్మిలు తమను ఆహ్వానించకుండా కార్యదర్శి అవమానించాడని వారు ఆరోపించారు. కార్యదర్శి చర్యను ఉపేక్షించబోమని అతనిపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి కమల్ ను వివరణ కోరగా, ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆదివారం రోజునే లేఖ ద్వారా అందరినీ ఆహ్వానించామని, సోమవారం రోజున కార్యక్రమానికి ఇద్దరు వార్డు సభ్యులు హాజరు కాకపోవడంతో గ్రామ పంచాయతీ వర్కర్ల ద్వారా సమాచారం అందించినప్పటికీ వారికి ఏదో ముఖ్యమైన పని ఉన్నదని చెప్పి కార్యక్రమానికి గైర్హాజరు అయినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి కమల్ తెలిపారు.



# ఎమ్మెల్సీ దండే విఠల్ జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ

**డిసెంబర్ 22, సిర్పూర్ (టి) నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్ కిర్మారే తరుణ్ సిర్పూర్ (టి)మండలం కేంద్రంలోనిహుడుకుల్లి, ఝజ్కాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మండల అధ్యక్షులు కీర్మరే తరుణ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ దండేవిటల్ పుట్టినరోజు సందర్భంగా పుస్తకాలు పంపిణీ చేశామని అన్నారు. ఎమ్మెల్సీ దండే బిడ్డలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని కాంక్షించారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆనందంగా సంతోషంగా నవ్వుతూ ఉండాలని అన్నారు. మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని రాబోయే కాలంలో



మంత్రివర్గ స్థానంలో ఉండి పేద ప్రజలకు అండగా, సామాన్య మానవునికి తోడుగా, మధ్యతరగతి వారికి ధైర్యంగా ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారుతి, ప్రవీణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రెడిటేషన్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**నిర్మల్, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇచ్చే మీడియా అక్రెడిటేషన్ కార్డుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2016 నాటి పాత నిబంధనలను రద్దు చేస్తూ, తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ రూల్స్ 2025 ను ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

**కొత్త నిబంధనల ముఖ్యాంశాలు అక్రెడిటేషన్ కమిటీల కాలపరిమితి**

రాష్ట్ర స్థాయి (ఎస్ఎమ్ఏసీ) , జిల్లా స్థాయి (డీఎమ్ఏసీ) అక్రెడిటేషన్ కమిటీల పదవీ కాలం రెండేళ్లుగా నిర్ణయించారు. కొత్త కమిటీలు ఏర్పాటయ్యే వరకు పాతవే కొనసాగుతాయి. అక్రెడిటేషన్ కార్డు,మీడియా కార్డు అక్రెడిటేషన్ కార్డు: ఇది ప్రభుత్వ సమాచారాన్ని సేకరించేందుకు రిపోర్టర్లకు గుర్తింపుగా ఉపయోగపడుతుంది. మీడియా కార్డు: డెస్క్ జర్నలిస్టులకు ఇచ్చే ఈ కార్డులు కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం పొందేందుకు మాత్రమే పనికివస్తాయి.

**డిజిటల్ మీడియాకు తొలిసారి నిబంధనలు**

డిజిటల్ న్యూస్ మీడియాకు అక్రెడిటేషన్ ఇవ్వాలంటే సదరు వెబ్‌సైట్‌కు గత ఆరు నెలల్లో నెలకు కనీసం 5 లక్షల మంది విజిటర్స్ (యూనిక్ విసిటర్స్) ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ మీడియా కేటగిరీలో గరిష్టంగా 10 కార్డులు మాత్రమే ఇస్తారు. ఎలిజిబిలిటీ క్రైటీరియా: న్యూస్ పేపర్లు: కనీసం 2,000 ప్రతులు పంపిణీ అవుతున్న దినపత్రికలే అక్రెడిటేషన్‌కు అర్హులు. పీఆర్ జి ఐ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఎలక్ట్రానిక్ మీడియా: శాటిలైట్ ఛానళ్లు 50శాతం వార్తా కంటెంట్‌ను కలిగి ఉండాలి. లోకల్ కేబుల్ ఛానళ్లు రోజుకు కనీసం 3 బులెటిన్లు టెలికాస్ట్ చేయాలి.

జర్నలిస్టుల అర్హత: స్టేట్ లెవల్ అక్రెడిటేషన్ కోసం డిగ్రీ విద్యార్హత లేదా ఐదేళ్ల అనుభవం ఉండాలి.

నియోజకవర్గ, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి.

**ఫ్రీలాన్స్ మరియు వెటరన్ జర్నలిస్టులు:**

15 ఏళ్ల అనుభవం ఉన్న ఫ్రీలాన్సర్లు, 30 ఏళ్ల అనుభవంతో పాటు 58 ఏళ్లు నిండిన వెటరన్ జర్నలిస్టులు కూడా కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**కమిటీల నిర్మాణం:**

రాష్ట్ర కమిటీ (ఎస్ఎమ్ఏసీ): మీడియా అకాడమీ చైర్మన్ చైర్మన్‌గా, ఐఅండ్‌పిఆర్ కమిషనర్ కో-చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇందులో వివిధ జర్నలిస్ట్ యూనియన్ల ప్రతినిధులు, పీసీఐ సభ్యులు ఉంటారు.

జిల్లా కమిటీ (డిఎమ్ఏసీ):

జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, డీపీఆర్వో మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

**నిబంధనల ఉల్లంఘన జరిగితే:**

అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేసినా, తప్పుడు సమాచారం ఇచ్చినా లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కార్డులను రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. పోగొట్టుకున్న కార్డుల స్థానంలో డూప్లికేట్ కార్డు కోసం రూ.250 చెల్లించాల్సి ఉంటుంది.



# తల్వేదకు కొత్త సర్పంచ్ ప్రమాణ స్వీకారం చేసిన గుమిడ్యాల లక్ష్మి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్స్

**ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే**

**నిర్మల్, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):** నిర్మల్ రూరల్ మండలంలోని తల్వేద గ్రామ నూతన సర్పంచ్ గా గుమిడ్యాల లక్ష్మి ,ఉప సర్పంచ్ దుసమూడి రాజు, వార్డు మెంబర్ ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన సభ్యులకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మేడిసెమ్మ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల నాయకులు జమాల్, అనిల్, మాజీ ఎంపీపీ మౌలానా, జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్ తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్

**ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కలెక్టర్లను ఆదేశించారు**

**నిర్మల్, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) లో భాగమైన ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు.సోమవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,అన్ని జిల్లాల కలెక్టర్లు,ఈ ఆర్వోల తో ఎస్ఐఆర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) లో భాగంగా ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో రోజుకు దాదాపు 10 వేల చొప్పున మ్యాపింగ్ ప్రక్రియను చేయాలని అన్నారు. వారం రోజుల లోపు మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని ఆదేశించారు. నిర్దిష్ట సమయంలోపు ఈ ప్రక్రియ ముగించాలని పేర్కొన్నారు. మ్యాపింగ్ ప్రక్రియతో పాటు, ఓటరు జాబితాలో సరిగా లేని ఓటర్ల ఫోటోలు గుర్తించి, ఫారం నంబరు 8 ద్వారా అసలైన ఫోటోలతో ఆధునీకరించాలని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగమైన ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియకు సరిపడినంత మంది సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు.ఈ విసిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమ యోధుడు గడ్డం వెంకట స్వామికి జిల్లా పోలీసుల ఘన నివాళి

**నిర్మల్, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు కేంద్ర మాజీ మంత్రి తెలంగాణ ఉద్యమ నాయకుడు దివంగత గడ్డం వెంకట స్వామి (కాక) 11వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో కాక చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాక చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా స్మరించుకుంటూ, ఆయన త్యాగాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ వర్ధంతి నివాళిలో జిల్లా పోలీసు అధికారులు, డి.పి.ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం గురుస్వామి ఆధ్వర్యంలో ప్రతి ఏట జరిగే అయ్యప్ప మహా మండల పూజకు ఎమ్మెల్యేబొజ్జు ను ఆహ్వానించిన దీక్ష పరులు

**ఖానాపూర్ డిసెంబర్ 22( ప్రజా జ్యోతి ) :**భక్తుల చె నిర్మించిన ఖానాపూర్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి ఏటా అయ్యప్ప ఆలయంలోజరిగే "మండల మహా పూజ మహోత్సవం" ఈనెల 27 శనివారం తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం గురుస్వామి ఆధ్వర్యంలో జరిగే పూజకు కావలసిందిగా స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్ ని శ్రీ అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు అడిదెల( సింగాపూర్) రాజన్న గురు స్వామి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు కోత్తపెల్లి సురేష్ కుమార్ కమటం రవి శెట్టి శ్యామ్ మెహన్ సింగు రవి స్వామి సంతోష్ రెడ్డి స్వామి భీమనాతి నరేష్, ఐలయ్య తోట భీమేశ్ స్వామి గార్ల ఆధ్వర్యంలో మండల మహా పూజ నిర్వాహకులు చిన్నం (రాజుర) సత్యం గురు స్వామి తాజా మాజీ మునిసిపల్ చైర్మన్ తో కలిసి సోమవారం క్యాంపు కార్యాలయంలో ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బొజ్జు తో



మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కి ఆర్థిక సహాయ, సహకారాలు కోరారు దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని అయ్యప్ప స్వాములు తెలిపారు

# భైంసాలో వైభవంగా దధిమథనము





**ధనుర్మాస ఉత్సవాల్లో బాగంగా దధిమథనోత్సవము**

**క్షీరసాగర మథనము వంటిదే ఈ గోపికలదధి మథనము**

**తిరుప్పావై దివ్య ప్రభంధ ప్రవచనంలో ఇందూర్తి ఆచార్య కళ్యాణ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 22 ,( ప్రజాజ్యోతి ):** పవిత్ర ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా బైంసా పట్టణంలో గల పద్మావతి నగర్ కాలనీలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా తిరుప్పావై ప్రవచనాలు నడుస్తున్నవి. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం దధిమథనోత్సవము వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి కాలనీలో గల చిన్నారులు నిత్య శ్రీ , ధ్యాన శ్రీ , శ్రీ నిఖ లు గోపికలుగా లిశార్ధ్ , శశాంక్ లు శ్రీ కృష్ణుని వేశధారణలో చక్కగా రేపల్లెలో గల ద్వాపరయుగపు పల్లె వాతావరణాన్ని కండ్లకు కట్టినట్టుగా చూపించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థాన ఆచార్య పురుషులైన శ్రీమాన్ వీరవెల్లి శ్రీనివాస రాఘవాచార్యుల శిష్యులు ,తిరుప్పావై దివ్య ప్రబంధ ప్రవచకులు ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ మాట్లాడుతూ అలనాడు అమృతమును పొందుటకు దేవతలు రాక్షసులు చేసిన క్షీరసాగర మథనము వంటిదే ఈ గోపికల దదిమతనము అని తెలిపారు .భగవంతుని అనుగ్రహము పొందుటకు ఎన్నో విధాలు ఉన్నాయని వాటిలో భగవత్ స్వరూప , గుణ విభూతులు అని వాటిని మననము చేయుటయే మదించుట అని , మన మనసు భగవానునియందు నిలిపి పట్టుదలతో కూడిన బుద్ధి మందర పర్వతము అని , మందర పర్వతమునకు కట్టిన వాసుకి అనే సర్పము మన యొక్క శ్రద్ధ , ప్రీతి అని తెలుపుతూ ఈ దదిమథనము మానవునిలోని దైవ శక్తులు అసుర శక్తులు పోటీ పడతాయని అన్నారు. భగవదాచార్య కటాక్షం వలన దైవ శక్తులు జయించి , అసుర శక్తులు నశిస్తాయని వివరించారు .అలాగే శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయ గౌరవాధ్యక్షులు సాదుల నారాయణ మాట్లాడుతూ ఈనాటి పాశురంలో శ్రీకృష్ణ గోపికల సంబంధమును సాక్షాత్ భగవత్ స్వరూపమును భగవత్ గుణములను అందరికీ కండ్లకు కట్టినట్లుగా ఆచార్యులు చెప్పటమే కాకుండా గోపికలు శ్రీకృష్ణుని వేషధారణలో అందరికీ తెలియజేయడం సంతోషదాయకంగా ఉందన్నారు ఈ పాశురాలలో శ్రవణమే కాకుండా ఆచరణము కూడా ఉంటుందని అది ఈనాటి పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించారు గోదా అమ్మవారు రెండవ గోపికను మేలుకొలుపుకొని మూడవ గోపిక ఇంటికి చేరుకుంటుందని తెలిపారు ఇలాంటి సన్నివేశాలు చూపించడం భక్తులకు సంతోషదాయకంగా ఉందని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు అర్చకుల ఆశీర్వనములతో పాటు ఆలయ నిర్వాహకులు సాదుల నారాయణ ,బచ్చు కళ్యాణ్ ,గుజ్జుల్వార్ వెంకటేష్,జి . నర్సాగౌడ్ ,కే రాములు జ్ఞాపికలను అందచేశారు. ఆలయానికి విశేష సంఖ్యలో వచ్చేభక్తులకు ఆలయ అర్చకులు శ్రీపాదాచార్యులు కట్టే కల్యాణాచార్యులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనములు తెలియజేశారు.



# సర్పంచ్ ను సన్మానించిన అల్లూరి కృష్ణవేణి

**సారంగాపూర్, డిసెంబర్ 22,ప్రజా జ్యోతి :** సారంగాపూర్ గ్రామ నూతన సర్పంచ్ కూనేరు భూమన్నను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి ప్రమాణ స్వీకరోత్సవానికి హాజరై సన్మానించి ఆశీర్వదించారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలే సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాయని అన్నారు. వీరి వెంట వాసవి గీత డాన్స్ మాస్టర్ హరికృష్ణ పాల్గొన్నారు.

# లక్ష్మణ చాంద మండలంలో నూతనంగా కొలువైన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు

**లక్ష్మణ చాంద, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో సోమవారం రోజున నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు ఆయా గ్రామ పంచాయతీలలో కొలువై ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. రెండు సంవత్సరాలుగా ఇన్చార్జీలుగా ఉన్న అధికారులు నూతన పాలక మండలికి బాధ్యతలను అప్పగించారు. మేజర్ గ్రామపంచాయతీ గల లక్ష్మణ చాంద మండల కేంద్రంలో సర్పంచ్ గా ఓస కవిత రాజు, ఉప సర్పంచ్ గా లక్కల వర్ష రవి, వారితోపాటు వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించి నూతన బాధ్యతలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు మాట్లాడుతు అన్ని పార్టీలకు అతీతంగా కుల మత బేధాలు లేకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అధిక మెజారిటీతో నన్ను విశ్వాసంగా ఎన్నుకున్న నా ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటానన్నారు. గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సహకారాన్ని పొందుతూ ఇటు అధికార పార్టీ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి, నాయకులు భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో ఘనంగా గణిత దినోత్సవం

**ఖానాపూర్ డిసెంబర్ 22( ప్రజా జ్యోతి ):** గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఇషాన్ పబ్లిక్ స్కూల్ లో మ్యాథ్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణితానికి సంబంధించిన నమూనాలని పాఠశాలలో ప్రదర్శించారు, గణిత నమూనాల్లో భాగంగా పైతగారస్ సిద్ధాంత నియమాల యొక్క ఉపయోగాలను వివరించారు. కోణాలు, కొలతలు, కొలమానాలను టూ డి, త్రీడి షాట్ నెట్ లో ప్రదర్శించారు. మ్యాథమెటిక్స్ లో టైం ఏ విధంగా తెలుస్తుంది. వాటి యొక్క నమూనాలను ప్రదర్శన ద్వారా తెలియపరిచారు. అనంతరం గణిత నమూనాలు, చార్ట్ లు, గణన పరికరాలు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించాయి. గణితం పై విద్యార్థుల్లో ఆసక్తి, సృజనాత్మకత తో పాటు తార్కిక ఆలోచన శక్తి మరింత పెంపొందించాలని ఉద్దేశంతో ఉపాధ్యాయులందరి సహకారంతో కార్యక్రమాన్ని చేపట్టామని ప్రిన్సిపల్ వెంకటేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పేరెంట్స్ పాల్గొన్నారు





## సామూహిక రుద్రాభిశేకాలు ప్రారంభం

**బోథ్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలకేంద్రంలో వేదపండితులు నమలికొండ సంతోష్ కుమార్ శర్మ, శుభమస్తు ఆధ్యాత్మిక వేదిక ఆధ్వర్యంలో 108 జంటలతో రుద్రాభిశేక సహిత హెూమ కార్యక్రమం కన్నుల పండుగగా ప్రారంభమైంది. మొదటి రోజు స్వస్తి పున్యాహవాచనం గౌరీ గణపతీ పూజలతో పాటు రుద్రాభిశేకం హెూమాలు శివకేశవ కళ్యాణాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ 108 జంటలతో 51 రోజుల పాటు కార్యక్రమం పూర్తి అయ్యేలా ప్రణాళిక తో ముందుకు సాగుతున్నమన్నారు. ప్రతీ రోజు రెండు జంటలు పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. పూజ అనంతరం పూజలో పాల్గొన్న జంటలకు ఒడిబియ్యం పోసి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9441796902, 8464896902 నెంబర్ లలో సంప్రదించాలని సూచించారు.

## వైభవంగా సర్పంచ్ ప్రమాణస్వీకారం

**సారంగాపూర్, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి :** సారంగాపూర్ మండల కేంద్రంలో నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకారం ఎంపీఓ హాజీజ్ ఖాన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద జరిగింది. నూతన సర్పంచ్ కూనేరు భూమన్న మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ముందుంటానని నన్ను నమ్మి అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని,సమస్యలు ఎక్కడున్నా మా దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఉప సర్పంచ్ అయిర కృష్ణ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పదవి అప్పగించినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ గ్రామ సమస్యలు తొందరగా పరిష్కారం చేయడానికి టీం అందరం సిద్ధంగా ఉన్నామని అన్నారు. వీరితో పాటు వార్డు సభ్యులు మిరియాల పద్మ సురేష్, సుంకరి గంగాధర్, కొత్తూరు లక్ష్మి భూచన్న, తయితి సందీప్ కుమార్, గుంటూకు స్వప్న నవీన్, కుర్మే భూమవ్వ మల్లేష్, గుంజి లలితా సాయికుమార్, దేవి సుధాకర్, పిల్లి సంతోష్, దొడ నర్సయ్య,కుతాడి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన గ్రామపంచాయతీ సర్పంచ్ కూనేరు భూమన్న, ఉపసర్పంచ్ అయిర కృష్ణారెడ్డి నీ మాజీ డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు, ప్రముఖ పరిశ్రామికవేత్త అల్లోల మురళీధర్ రెడ్డి, నిర్మల్ మార్కెట్ చైర్మన్ సోమ్ భీమ్ రెడ్డి, మాజీ డీసీఎంస్ చైర్మన్ అయిర నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బొల్లోజి నర్సయ్య, మాజీ ఎంపీపీ అట్ల మైపాల్ రెడ్డి, పోత రెడ్డి నర్సారెడ్డి, సామల వీరయ్య,రేషన్ డీలర్ నారాయణరెడ్డి, చిన్నోల ఈశ్వర్, కొట్టే శేఖర్, డోకూర్ భీమలింగం, ఓలత్రి రాజు రెడ్డి, తదితర నాయకులు యువజన సంఘాలు సభ్యులు పాల్గొన్నారు.



## సర్పంచుల పదవి కాలాన్ని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలకే కేటాయించాలి

**ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి**

**ఖానాపూర్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి ):** సర్పంచుల పదవీ కాలాన్ని గ్రామాల అభివృద్ధి ప్రజా సమస్యలకే కేటాయించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఇటీవల ఎన్నికల్లో గెలిచిన గ్రామపంచాయతీ సర్పంచుల ప్రమాణ శ్రీకారం సోమవారం జరిగిన సందర్భంగా పలు ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో పాల్గొన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా ఖానాపూర్ కడెం పెంబి దస్తూరా బాద్ జన్నారం ఉట్నూర్ ఇంద్రవెల్లి సిరికొండ మండలాల్లోని పలు గ్రామాల్లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా పెంబి మండల కేంద్రంలోని పెంబి గ్రామపంచాయతీ ఖానాపూర్ మండలంలోని తర్లపాడు, మస్కాపూర్ గ్రామపంచాయతీలో, కడెం మండలంలోని అంబర్పేట గ్రామంలో జన్నారం మండలంలోని తలమడుగు, పొన్కల్, ఉట్నూర్ మండలంలోని ఘన్పూర్ గ్రామపంచాయతీల సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణస్వీకారంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలు ముగిసినందున వార్డు సభ్యులకు గానీ సర్పంచ్ కు గానీ పోటీ చేసి ఓడిపోయిన వారందరినీ ఎన్నికైన సర్పంచులు వార్డు సభ్యులు కలుపుకొని పోయి సమిష్టిగా గ్రామాభివృద్ధిపై చర్చించి అభివృద్ధి చేయాలన్నారు. గ్రామాల్లో ముందుగా సమస్యలను



సేకరించి ఏ సమస్య అయితే తీవ్రంగా ఉందో ఆ సమస్యను మొదటి దశలోనే పరిష్కరించి మిగతా సమస్యలను కూడా పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం పూర్తి సహకరిస్తుందని నిధుల మంజూరు కి తాను కూడా సహకరిస్తానని గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని అన్నారు. పాలకవర్గ సభ్యులు అందరూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. తర్లపాడు సర్పంచ్ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వయసులో సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందడం అభినందనీయమని ఆ గ్రామ సర్పంచ్ అభినందించారు. మస్కాపూర్ లో జరిగిన సర్పంచ్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆ గ్రామంలో మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుకు హామీ ఇచ్చారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రమాణ స్వీకారం చేయించడంలో ఆయా మండల స్థాయి డిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పాలక వర్గాల బాద్యతల స్వీకరణ

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 22,( ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అట్టహాసంగా గ్రామపంచా య తీ పాలకవర్గాలు కొలువు తీరా యి. పల్లెల్లో కొత్త ఉత్సాహం సంతరించుకుంది. జిల్లా వ్యా ప్తంగా ఒకేసారి గ్రామపంచాయ తీలలో పాలకవర్గాలు కొలువు దిరాయి. కొత్త పాలకవర్గం స భ్యులు పదవి బాధ్యతలు స్వీ కరించారు. ప్రత్యేక అధికారు లతో పదవీ బాధ్యతల ప్రమా ణస్వీకారోత్సవం జరిపారు. అంగరంగ వైభవంగా ఈ ప్ర మాణ స్వీకరోత్సవం జరిగింది. ముందుగా గ్రామపంచాయ తీలో ఏర్పాట్లు ఘనంగా నిర్వ హించారు. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచులు వార్డు మెంబ ర్లు ఈ ప్రమాణస్వీకారం ఉత్స వంలో పాల్గొన్నారు. ప్రత్యేక అ ధికారులు వీరందరికీ పదవి ప్ర మాణం చేయించారు. గ్రామ అ భివృద్ధికి కట్టుబడి ఉంటామని ప్రమాణం చేశారు. ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లాలో 1514 గ్రా మపంచాయతీలకు కొత్త పాల కవర్గాలు కొలువు దీరాయి. ఒకే రోజు అంతటా గ్రామాలలో ప్రమాణస్వీకారోత్సవాలు, పద వి బాధ్యతల స్వీకారోత్సవాలు జరగడం వల్ల ఒక పండుగ వాతావరణం సంతరించుకుం ది. భాజా భజన్త్రీలతో పాలక వర్గాలను గ్రామపంచాయ తీలకు తీసుకువచ్చి ఘనంగా సన్మానాలు సత్కారాలు చేశా రు. వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు అందరూ ఈ ప్రమా ణ స్వీకారోత్సవాలకు హాజరై మిఠాయిలు పంచుకున్నారు. కొన్ని గ్రామపంచాయతీలలో బాణసంచాలు పేల్చుతూ ఘ నంగా పదవి బాధ్యతలు స్వీక రించారు. ఉత్సాహంగా ఒక పండుగగా ఈ ప్రమాణ స్వీకా రోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలకు ప్రభుత్వంని యమించిన ప్రత్యేక అధికారులు హాజరై పాలకవర్గాలతో ప్ర మాణం చేయించారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన అభ్యర్థు లకు జిల్లా రాష్ట్ర నాయకులు హాజరై ప్రమాణస్వీకారో త్సవం లో పాల్గొన్నారు. ఆ పార్టీ మద్ద తుతో గెలిచిన సర్పంచులకు అండగా నిలిచారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు మద్దతు తెలిపి న సర్పంచులకు సైతం ఆ పార్టీ లకు చెందిన జిల్లా, రాష్ట్ర నా యకులు హాజరై వారికి అండ గా నిలిచారు. గ్రామాల అభివృ ద్ధికి కూడా సహకరిస్తామని కొత్త సర్పంచులకు అభయ హస్తం అందించారు. ఈ కార్య క్రమాలకు ఎమ్మెల్యేలు కూడా హాజరయ్యారు. కొత్త పాలకవ ర్గాలకు



భరోసాలు కల్పించారు. గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు సందిస్తామని కొత్త పాలకవర్గా లు ఉత్సాహంతో గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలని సూ చించారు. అనంతరం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు గ్రామసభలు నిర్వహించి గ్రామ స్తులందరికీ శుభాకాంక్షలు తెలి యజేశారు. కొత్త సర్పంచులు కొలువుదీరడంతో అనేకమంది వివిధ పార్టీల నాయకులు గ్రా మస్తులు సర్పంచులకు, ఉప సర్పంచులకు గ్రామ సభ్యులకు సన్మానాలు సత్కారాలు చేశారు. శాలువాలు కప్పి అభినం దించారు. గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఎలాంటి పక్షపాత వైఖరిని అవలంబించకుండా అభివృద్ధి ధ్యేయంగా ముందుకు కదలాలని కోరారు. కొన్ని గ్రామపం చాయతీలలో అన్ని వర్గాలను కలుపుకొని ప్రజల సమక్షం లో నే ప్రమాణ స్వీకారం చేశారు. సొంతభవనాలు లేని గ్రామ పంచాయతీలలో కమ్యూనిటీ హాళ్లు, పాఠశాలల్లో ఈ ఉత్స వాలను ఏర్పాటు చేసుకొని ప్ర మాణస్వీకారాలు చేశారు. ప్రత్యేక అన్నదాన కార్యక్రమా లు సైతం నిర్వహించారు. ఉ మ్మడి జిల్లా వ్యాప్తంగా సోమ వారం ఒక పండుగ జరిగింది. ఒకేసారి ఉమ్మడి జిల్లాలోని పల్లెల్లో గ్రామపంచాయతీ పా లకవర్గాలు కొలువుదీరడంతో పండుగ జరిగినట్లుగా కనిపిం చింది. కొన్ని గ్రామపంచాయతీ లలో కొత్త పాలకవర్గాలు అభి వృద్ధి పనులను కూడా ఈ రోజే ప్రారంభించాయి. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేర కు పనులు ఇప్పటినుండే ప్రా రంభించారు. అభివృద్ధి పనుల కు భూమి పూజలు చేసి ప్రజల సమక్షంలోనే పనులను ప్రారం భించారు. ఇదే ఉత్సాహంగా అభివృద్ధికి కూడా ప్రజలు సహ కరించాలని కోరారు.